DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 23, 2025

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతీ

- ఇంటింటికి ఇందిరమ్మ చీర
- ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి.
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

9 లో






# మారేడు గొండ.. మారేది ఉందా?

## బా(సా)గు చేసేదెన్నడో?

- 800 ఎకరాల ఆయకట్టు
- ప్రశ్నార్థకం గానే రబీ సాగు
- దెబ్బతిన్న పంట కాల్వలు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- రెండేళ్లుగా సాగుకు సెలవే
- దెబ్బతిన్న కాలువలను పట్టించుకోరాయే
- రూ. 1.70 కోట్లతో చెరువుకు మరమ్మత్తులు
- కాల్వల రిపేర్లు మాత్రం విస్మరించారు

2 లో

తాళం వేశారు... గొళ్ళెం మరిచారు అన్న రీతిలో ఉంది ఇరిగేషన్ అధికారుల పనితీరు.. 800 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించే ఓ చెరువుకు సంబంధించిన మరమ్మత్తుల ప్రక్రియను పూర్తిస్థాయిలో చేయకపోవడంతో ఆ చెరువు కింద వ్యవసాయ భూములు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారుల అసంపూర్తి పనుల కారణంగా రెండేళ్లుగా ఆ చెరువు కింద సాగు ప్రశ్నార్థకంగా మారింది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా చెరువునిండా నీళ్లు ఉన్నా ఆ నీటిని పంట పొలాలకు తరలించే కాలువలు మాత్రం మరమ్మత్తులకు దూరంగా అధ్వానంగా ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దెబ్బతిన్న చెరువుకు సంబంధించి సగం సగం పనులు చేయడం వల్ల ఆ చెరువు కోసం ఖర్చు చేసిన నిధులు నిష్ప్రయోజనం గానే మారాయి. కాల్వలు పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో పంటలకు సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేకుండా పోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండేళ్లుగా సమస్య కొన సాగుతూనే ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం ఆ సమస్యకు శాశ్వతమైన పరిష్కారాన్ని చూపలేకపోతున్నారు.

డీడీ 9 వార్త, ములుగు బ్యూరో

# అక్రమ గ్రా(ట్రా)వెల్

## రాత్రికి రాత్రే తోలే(తోడే)స్తున్నారు

- గుట్టలను కొల్లగొట్టి కోట్లు దండుకుంటున్న దృశ్యం
- ఆ శాఖాధికారులకు భారీగా ముడుపుల ముట్టజెప్పినట్లు ఆరోపణలు
- అసల అనుమతులే లేకుండా అక్రమ తవ్వకాలు
- నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తోలకాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న వైనం
- అక్రమదారుల అడుగులకు మడుగులు ఒత్తుతున్న అధికార యంత్రాంగం
- ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయంటూ ఫీంకారం
- అనుమతి పత్రాలు ఉంటే చూపడానికి ఎందుకీ మౌనం
- రాత్రి అయితే మొదలవుతున్న చీకటి దందా వ్యవహారం

9 లో





పచ్చదనంతో కళకళలాడే కొండలను సైతం పిండి చేస్తూ పర్యావరణాన్ని కాపాడవలసిన వారే స్వలాభం కోసం ప్రకృతిని నాశనం చేయడం వలన అది మానవ వినాశనానికి దారితీస్తుంది. కంచే చేనును మేసిన చందాగ ప్రభుత్వ భూమిని,ఖజానాను కాపాడాల్సిన ఆ శాఖాధికారులు అక్రమ వ్యాపారులకు అడుగులకు మడుగులొట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.దీంతో వారి వ్యాపారం మూడు ఆరు కాయలుగా సాగుతోంది.

- చర్ల, (డిడి9 వార్త)

## రామరాజ్యం పేరుతో బిజేపి రాక్షస పాలన

- మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖ
- పోలవరంతో భద్రాద్రి ఉనికికే ప్రమాదం
- ఆ ఆదు పంచాయితీలను తెలంగాణలో కలపాలని
- ఆపరేషన్ కగార్ ఓ వచ్చి బూటకం
- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేయాలి
- శంతవనంత ముగింపు సభను జయప్రథం చేద్దాం
- చాడా, తక్కెళ్లపల్లి, బాలనర్సింహా, కలివేన, నెల్లికంటి, సాబీర్ పాషా

12 లో



# మారేడు గొండ..
# మారేది ఉందా?
## బా(సా)గు చేసేదెన్నడో?



- 800 ఎకరాల ఆయకట్టు
- ప్రశ్నార్ధకం గానే రబీ సాగు
- దెబ్బతిన్న పంట కాల్వలు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- రెండేళ్లుగా సాగుకు సెలవే
- దెబ్బతిన్న కాలువలను పట్టించుకోరాయే
- రూ. 1.70 కోట్లతో చెరువుకు మరమ్మత్తులు
- కాల్వల రిపేర్లు మాత్రం విస్మరించారు

డీడీ 9 వార్త, ములుగు బ్యూరో : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు తర్వాత మండలంలో అతిపెద్ద చెరువుగా గుర్తింపు పొందిన మారేడ గొండ చెరువు పంట కాలువలు దెబ్బ తినడంతో రబీ వరి సాగు చేయడం ఎలా అని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతులు పంటలకు చెరువు నీటిని వినియోగించాల్సిన అవసరం రాలేదు. మారేడు కొండ చెరువు మధ్యలో సుమారు 800 ఆయకట్టు ఉంది. చెరువులో పూర్తిస్థాయి నీటిమట్టం ఉండడంతో రబీ వరి పంట సాగు చేసేందుకు సిద్ధమయ్యే రైతులు పంట కాలువల పరిస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### దేశంలో అత్యధిక వరపాతం నమోదు... దెబ్బతిన్న పంట కాలువలు

మూడు సంవత్సరాల క్రితం భారతదేశంలోనే అత్యధిక వర్షపాతం లక్ష్మీదేవి పేట గ్రామంలో నమోదయింది. కుండపోత వర్షాలతో లక్ష్మీదేవి పేట బూర్గుపేట గ్రామాల మధ్య ఉన్న మారేడుగొండ చెరువు ఒకేసారి నాలుగు చోట్ల గండ్లు పడి గణపురం



మండలంలోని మోరంచపల్లి గ్రామ విధ్వంసానికి కారణమైంది. ఈ క్రమంలో బూరుగుపేట గ్రామానికి చెందిన ముగ్గురు గల్లంతయ్యారు. మారేడుగొండ చెరువు తైబందీ రైతుల పంట కాలువలు భారీగా దెబ్బ తిన్నాయి. రైతులు చిన్నచిన్న గండ్లను పూడ్చుకోవడం కోసం గతంలో అందరూ కలిసి డబ్బులు సమీకరించి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం కాలువలు పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో ఎక్కువ మొత్తంలో ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అధికారులు పట్టించుకోకపోతే కాలువలు మరమ్మత్తు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు.చెరువును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసిన అధికారులు కాలువలను పట్టించుకోకపోవడంతో పంటలు సాగు చేసుకోవడం ఎలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### రెండేళ్లు పంటలు లేక నష్టపోయిన ఐదు గ్రామాల రైతులు....

మారేడు గొండ చెరువును నమ్ముకుని పంటలు సాగు చేసుకునే రైతులు చెరువు తెగిపోయిన తర్వాత రెండు సంవత్సరాల పాటు పంటలు సాగు చేయలేక తీవ్రంగా నష్టపోయారు. లక్ష్మీదేవి పేట, బూర్గుపేట, నర్సింగాపూర్, పట్వారి పల్లె(లక్ష్మీపురం), చక్రవర్తి పల్లె గ్రామాలకు చెందిన రైతులకు మారేడుగొండ చెరువు క్రింద వ్యవసాయ భూములు ఉన్నాయి. చెరువు బాగా అయిందని సంతోషం ఉన్న కాలువలు లేకపోవడంతో సాగు చేయడం ఎలాగని చెరువుతోపాటు కాలువలను కూడా బాగు చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

### ఈజీఎస్ ద్వారా తాత్కాలిక మరమ్మతులు చేయించండి, రైతు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మారేడుగొండ చెరువు కాలువలకు తాత్కాలిక మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ స్పందించి మారేడుగొండ చెరువు క్రింద సాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం జరిగే రక్షణ చర్యలు చేపట్టాలి. రబీ వరి పంటలు పూర్తయిన తర్వాత వేసవికాలంలో పక్కా కాల్వలను నిర్మించాలి.



# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 23:**




కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాల ను అనుసరిస్తూ పాత లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి నేడు అమలులోకి వచ్చిన సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ,జాతీయ కమిటీ పిలుపు మేరకుసింగరేణి బొగ్గు బావులపై లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను తగులబెట్టి.నిరసన కార్యక్రమాలు చేయడం. జరిగింది. జీడీకే 1ఇంక్లైన్ లైన్,జి డి కే 2ఏ . ఇంక్లైన్లో, జి డి కే 11. ఇంక్లైన్లో జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టీ యూ సీఐటీయూ, హెచ్ ఎం ఎస్ , నాయకత్వంలో కార్మికులు లేబర్ కోడ్స్. ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టీ యూ,వర్కింగ్ ప్రెసిడెంట్. ఐ కృష్ణ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల నుండి పాత లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న పరిశ్రమంలో అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత స్థాయిలో అన్ని కార్మిక సంఘాలు ఫెడరేషన్లు కార్మిక ఉద్యోగ సంఘాలు అనేక నిరసనలు భారత్ బందులు, టోకెన్ సమ్మెలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ కార్మికుల అభిష్టానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలను సంప్రదించకుండా ఈ ఐదు సంవత్సరాల్లో ఎన్ని ఉద్యమాలు చేసినా మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను నిన్నటి నుండి (21/11/25) అమలులోకి తెచ్చిందని. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చడానికి ఈ కోడ్స్ అమలులోకి తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమం లో జి ఎల్ బి కే ఎస్, ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ,కోశాధికారి గుండేటి మల్లేశం, ఆర్ జీ 1 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ప్రసాద్, కార్యదర్శి చింతల శేఖర్, సి ఐ టీ యూ,హెచ్ ఎం ఎస్,నాయకులు శివరాం రెడ్డి, ఆరేపల్లి రాజమౌళి, సంపత్, మరియు ఐ ఎఫ్ టీ యూ,నాయకులు ఐ రాజయ్య, ఎం కొమురయ్య పాల్గొన్నారు.

# రామగుండం ఏఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనకు వచ్చిన పెద్దపల్లి ఎంపీ

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 22:**

ఎంపీ పర్యటనకు ఎలాంటి ఏర్పాట్లు చేయని అధికారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ వంశీకృష్ణ, సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో స్థల పరిశీలన చేసిన ఎంపీ,గత సంవత్సరకాలం నుండి ఎంపీ వంశీకృష్ణ కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ తో జరిపిన చర్చల ఫలితాలు కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించింది,ఈ క్రమంలో ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించేందుకు ఎంపీ వంశీకృష్ణ వచ్చారు,అయితే అధికారులు ఆసుపత్రి స్థలంలో ఎలాంటి ఏర్పాటు చేయలేదు,దీంతో అధికారుల తీరుపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు,ఎంపీనీ అధికారులు అవమానపరిచారని ఆరోపిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ తో పాటు, ఈఎస్ఐ అధికారుల కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు,ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్మికుల




సౌకర్యం కోసం ఆసుపత్రిని తీసుకువస్తానని తెలిపిన ఏం పి వంశీకృష్ణ ఆయనతో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జంపన్నవాగును నిర్లక్షంతో గాలికొదిలినట్లేనా..?

- **సుందరీకరణ కోసం కోట్లనిధు లు మంజూరి చేసె,,**
- **జంపన్నవాగులొ పనులు చేసెదెపుడో..,,?**
- **టూరీజం అధికారులు పట్టిం చుకోక పనుల ఊసేది,,**



**ఏటూరునాగారం క్రైం బ్యూరో నవంబర్ 22 (డిడి 9 వార్త )**

మేడారం పనుల్లో బాగంగా జంపన్న వాగు పనులను గాలికొదిలేసినట్లేనా? ఆరోపనలు వస్తున్నాయి, భక్తులకు సౌకర్యంకోసం ఈవాగులొ అభివృద్ధి పనులు చేసెందుకు పృభుత్వం టూరీజం శాఖకు అప్పగిస్తు నిధులను ముందుగానే మంజూరిచేశారు, కాని ఇప్పటికి ఆ శాఖ అధికారులు జంపన్నవాగును సందర్సించలేదు, ఆటువైపున కన్నెత్తిచూడక పోవడం నిర్లక్షంగా వ్యవహరించినట్లుగా ఉందనె విమర్సలు వస్తున్నాయి మేడారం మహ జాతర పనులు అన్నిశాఖల ద్వారపనులు చేపట్టిపనులు ముమ్మరంగా సాగుతున్నాయి, కాని జంపన్నవాగులొ ఇప్పటికి ఎలాంటిపనులు చేపట్టక పోవడం నిర్లక్షానికి అద్దంపడుతుంది టూరిజం అధికారులకు ప్రభుత్వం అప్పగిస్తు నిధులు మంజూరిచేయడమె పపోర పాటు చేసినట్లయింది, ఇప్పుడు తలపట్టు కుంటున్నారు ,ఇదిలా ఉండగా ఐ బీ అధికారులు తమకు ఏమిచేప్పనిదే తమకెందుకు అనే విధంగా ఉన్నారు నిధులు మంజూరిచేసి పనులుచేయమంటె చేద్దాం అనేకోవలొ ఉన్నారు. కాని అలాంటిదేమి చేయలేదు, జంపన్నవాగులొ ఇన్ పిల్టర్ బావులు 39 దాక ఉన్నాయి వీటిలొ ఇసుకను పూడికతీయవలెను ఓకొక్క బావికి నలుగురు గజ ఈతగాళ్లను పెట్టాలి, ఎనిమిదిమంది కూలీలు పనిచేస్తె జాతర వరకు పనులుపూర్తవుతాయి, కాని ఇప్పటికి అలాంటిపనులేవి లేకుండా ఉంది, జాతర పనులు దగ్గరపడుతున్నాయి కథా జంపన్నవాగు పనులేమో ఇంకా చేపట్టడం లేదు మతలబు ఏమిటని అంటున్నారు,పెద్దమొత్తంలొ టూరిజం శాఖకు నిధులను మంజూరిచేస్తె నిధులు ఆ శాఖలొ మూలుగుతున్నాయనె విమర్సలు కూడవస్తున్నాయి,




# కలప, ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- **వడ్రంగులు అక్రమాలకు పాల్పడరాదు**
- **పర్మిట్ కలిగిన కర్రనే వాడాలి**
- **ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

అక్రమంగా ఇసుకను, కలపను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ అన్నారు. జిల్లా కేంద్రం లోని తన కార్యాలయంలో ఆయన డి డి 9 వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు తమ పరిధిలో విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఏ ఒక్కరైనా విధుల నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో వడ్రంగులు 1.5 హెచ్ పి కంటే ఎక్కువ సామర్థ్యం కల దూగడ మిషన్లు ఒకటి కంటే ఎక్కువ వాడరాదని తెలిపారు. వడ్రంగుల వద్ద అధిక మొత్తంలో ఎలాంటి పర్మిట్ లేకుండా కలప ఉండరాదని అన్నారు. ఒకవేళ అక్రమ కలప ఉంటే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. టింబర్ డిపోలు, సా మిల్లులను మున్సిపాలిటీల పరిధిలో మాత్రమే పెట్టుకోవచ్చు అని అది కూడా 5 కిలోమీటర్ల దూరంలో ఫారెస్ట్ ఉండరాదని తెలిపారు. అడవులను నరికి పోడు భూములను తయారు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు.

# వెంకటాపూర్ కాలేజీలో న్యాయ సేవా సదస్సు

- **బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం**
- **జూనియర్ కాలేజీలో ర్యాగింగ్ నిషేధం**
- **మైనర్లు వాహనాలు నడపరాదు**
- **బానోతు స్వామి దాస్**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,బాల్యవివాహ నిరోధక చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు.అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,యువత మత్తుకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మరియు ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. చందర్, జూనియర్ లెక్చరర్స్ బి. చరణ్, ఎం. గోవర్ధన్,కిరణ్ కుమార్, సుస్మిత, లక్ష్మి, నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎస్సై వివాహానికి హాజరైన భద్రయ్య

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

వరంగల్ జిల్లా హంటర్ రోడ్డు లోని డి కన్వెన్షన్ హాల్లో ములుగు జిల్లా ట్రైనింగ్ ఎస్సై మహేష్ వివాహ మహోత్సవానికి ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ గడ్డం భద్రయ్య మాదిగ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అతని వెంట ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళితరత్న నమిండ్ల చిన్నస్వామి పాల్గొని ఇరువురిని ఆశీర్వదించినారు.




## గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎస్.జి.టి. ఉపాధ్యాయులు కృషి చేయాలి: ఐటీడీఏ పి.ఓ. బి. రాహుల్

- **ఉపాధ్యాయ సామర్థ్య అభివృద్ధి శిక్షణ లో ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం**
- **'ఉద్దీపకం' వర్క్ బుక్ తప్పనిసరిగా బోధించాలి**

**భద్రాచలం, నవంబర్ 22 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్.జి.టి. ఉపాధ్యాయులు తమ సామర్థ్యాలను పెంచుకొని, ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కోరారు. ఈ శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని సరైన విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు. శనివారం భద్రాచలం పట్టణం లోని బీఈడీ కళాశాలలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల ఎస్.జి.టి. ఉపాధ్యాయులకు నిర్వహించిన ఉపాధ్యాయ సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.ఓ. రాహుల్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, సామాజిక స్పృహ పెంచడానికి ఉపాధ్యాయులు ముందుండాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాభ్యాసం అందించేందుకు 'ఉద్దీపకం' వర్క్ బుక్ (గణితం, ఇంగ్లీష్, తెలుగు పదాలతో) ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. జి.పి.ఎస్. పాఠశాలల నుంచి ప్రైమరీ పాఠశాలల వరకు ఉన్న గిరిజన చిన్నారులకు ప్రతి ఎస్.జి.టి. ఉపాధ్యాయుడు ఈ వర్క్ బుక్‌ను తప్పనిసరిగా, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఉద్ఘాటించారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 200 మంది ఉపాధ్యాయులు, 10 మంది డి.ఆర్.పీ.లు పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, జి.సి.డి.ఓ. అలివేలు మంగ తాయారు తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్కౌంటర్ల ను ఖండిస్తూ గోదావరిఖనిలో వామపక్షాల నిరసన

- **ఈ నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.**




**డిడి9వార్త /రామగుండం నవంబర్ 22:**

ఎన్కౌంటర్ల పేరుతో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను కేంద్ర ప్రభుత్వం కాల్చి చంపడాన్ని ఖండిస్తూ ఈ రోజు గోదావరిఖని వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ. జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టేందుకు మావోయిస్టు పార్టీ నాయకులను,సానుభూతి పరులను పెద్ద ఎత్తున బూటకపు ఎకౌంటర్లలో కాల్చి చంపుతున్నారని విమర్శించారు. మావోయిస్టు నాయకుల నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పోలీస్ బలగాలను మోహరించి మావోయిస్టుల పై యుద్ధం చేస్తూ అంతం చేస్తున్నాయని లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను కూడా పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని అదేవిధంగా పోలీసు అదుపులో మావోయిస్టు ముఖ్య నాయకులు పోలీసుల అదుపులో ఉన్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని నిజంగా పోలీసుల అదుపులో మావోయిస్టులు ఉంటే వారి ప్రాణానికి హాని తలపెట్టకుండా కోర్టు లో అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని బూటకపు ఎన్కౌంటర్లను ఆపివేయాలని, ఎన్కౌంటర్ల పై న్యాయ విచరణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా నాయకులు బి అశోక్,చిలుక శంకర్, ఐ రాజేశం, మేరగు చంద్రయ్య,ఎం దుర్గయ్య, పైడిపల్లి రమేష్, ఎం కొమరయ్య, గుండు రాజయ్య, దుర్గం పోచం,రాయపోచం, ప్రేమ్ కుమార్, కాంపెల్లి మల్లేశం.తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- **పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండి మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి.**
- **కరీంనగర్ సన్ రైజ్ అస్పత్రి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతృత్వంలో తబితా ఆశ్రమ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం.**



**డిడి9వార్త/రామగుండం నవంబర్ 22:**

కరీంనగర్ సన్ రైస్ అస్పత్రి ఆధ్వర్యంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతృత్వంలో రామగుండం తబితా ఆశ్రమంలో శుక్రవారం రోజున చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత కౌశిక హరి హాజరై ఆశ్రమ పిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ కరీంనగర్ సన్ రైస్ అస్పత్రి ఆధ్వర్యంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆరోగ్యమే మహాభాగ్యమని చలికాలంలో పిల్లలందరూ జాగ్రత్తగా వైద్యుల సలహాల మేరకు ఉండాలని ఆరోగ్యంగా ఉంటేనే మీరు కష్టపడి చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకొని నేటి పిల్లలె రేపటి మేధావులుగా తయారవుతారని వారన్నారు.పిల్లలకు ఎవరూ లేరని బాధపడవలసిన అవసరం లేదని తబితా ఆశ్రమానికి నిరంతరం మా సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు నేటి పిల్లలే రేపటి ప్రయోజకులని తబితా ఆశ్రమం పిల్లల ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఉచిత వైద్యంతో పాటు పిల్లలందరికి ఉచితంగా మందులు మరియు ఎనర్జీ డ్రింక్స్ అందించడం జరిగిందన్నారు. అస్పత్రి నిర్వహకులు మాట్లాడుతూ నిరంతరం నిరుపేదలకు, అనాధలకు మా అస్పత్రి యాజమాన్యం ఉచిత వైద్య పరీక్షలు మరియి గుండె, బీపీ, షుగర్, కంటి వైద్యం ఇసిజి తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా పరిక్షలు మరియి మందులు పంపిణీ చేస్తామన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సన్రైస్ ఆసుపత్రి మేనేజ్ మెంట్ మేనేజార్ కొత్తురి రాజేందర్, మరియు కోఆర్డినేటర్ జాతకం సతీష్, మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి తో పాటు డాక్టర్లు మరియు సిబ్బందితో పాటు ఐసిబిఎస్ అధికారులు కనుక రాజ, నిర్మల మరియు ఫైట్స్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, నరేంద్ర, గౌస్, తో పాటు శ్రీనివాస్,మరియు విమల. పాల్గొన్నారు.

# 24న ములుగులో అందెశ్రీ సంస్మరణ సభ

- **తన జీవిత చరిత్ర నేటి సమాజానికి ఎంతో అవసరం.**
- **కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న**



**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం రోజున మధ్యాహ్నం 12గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వెనుక ఉన్న మున్సిపల్ కమ్యూనిటీహాల్ లో* తెలంగాణ రాష్ట్ర గీతా రచయిత డాక్టర్ అందెశ్రీ యాదిలో జరిగే ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది. ములుగు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ.. పశువుల కాపరి గా మొదలై, ప్రపంచాన్ని చుట్టివచ్చి లోకకవి ప్రస్తానం అందరికీ ఆదర్శనీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం అందించిన వాగ్గేయకారుడు అందెశ్రీ ఆశయాల కొనసాగింపుగా తన జ్ఞాపకాలను స్మరించుకుంటూ తనకు పాటల నివాళి తెలియజేద్దాం అనీ పిలుపు.. విద్యార్థి మేధావులు ప్రజా, కుల సంఘాలు కవులు కళాకారులు హాజరుఅయి విజయవంతం చేయాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో రాగుల శంకర్, ఎండి రహీముద్దీన్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, గోల్కొండ నరేష్, మోతె రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి

- **రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులైన సీఎం రేవంత్ రెడ్డి**
- **మంత్రి సీతక్క తోనే ములుగు**
- **జిల్లా అభివృద్ధి**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**
- **రూ.251 కోట్ల తో మేడారం అభివృద్ధికి సీతక్క కృషి**
- **ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలి**
- **ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేరుస్తుంది**
- **మంత్రి సీతక్క స్ఫూర్తితో రాజకీయాలల్లోకి**
- **ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా**
- **కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ములుగు మండల అధ్యక్షురాలు గుంటోజు పావనితో**



**డిడి 9 వార్త ప్రతినిధి ముఖాముఖి**

డి డి 9 వార్త, ములుగు జిల్లా బ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ములుగు మండల అధ్యక్షురాలు గుంటోజు పావని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో డి డి 9 వార్త ములుగు జిల్లా ప్రతినిధి పెండ్యాల ఇందిరా దేవి ఆమెను శనివారం ముఖాముఖి ఇంటర్వ్యూ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పావని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై, పార్టీ పటిష్టత పై పలు అంశాలను వెల్లడించారు. తన పుట్టినిల్లు మెట్టినిల్లు అందరూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారని అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో 2021 నుండి క్రియాశీలంగా పనిచేస్తున్నానని తెలిపారు. తాను ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్కను ఆదర్శంగా తీసుకొని ఆమె స్ఫూర్తితో రాజకీయాల్లో ముందుకు పోతున్నానని తెలిపారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అంచలంచెలుగా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఏ రాజకీయ పార్టీ పేదలకు రేషన్ సన్న బియ్యం ఇవ్వలేదని తమ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇచ్చి ఆదుకొందని తెలిపారు. సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, సన్నధాన్యానికి బోనస్ 500, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు చీరల పంపిణీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు గత పాలనలో వేతనాలకు సకాలంలో నోచుకోలేదని అలాంటిది ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి ప్రతినెల 1వ తారీకు వేతనాలు చెల్లిస్తున్నారని, వారంతా ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా 42% బీసీలకు రిజర్వేషన్ కేటాయించిందని, బీసీలు అందరూ కూడా ఐకమత్యంతో కాంగ్రెస్కు మద్దతు పలకాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని ములుగు జిల్లాలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మహిళలందరినీ ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నానని పావని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు నిర్మాణము, సాగునీటి కొరత లేకుండా పనులు చేపడుతుందని అన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధతో ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారక్క జాతర అభివృద్ధికి 250 కోట్ల రూపాయలు వెచ్చించి, గద్దెలతో పాటు నూతన నిర్మాణాలు చేస్తున్నారని, భక్తులకు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని ఆమె ఆరోపించారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు అధిక సంఖ్యలో గెలుపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షురాలు గుంటోజు పావని పిలుపునిచ్చారు.

## పాలంపేటలో చీరలు పంపిణీ మంత్రి సీతక్క చేతుల మీదుగా మహిళల అందజేత

**డిడి 9 వార్త, వెంకటాపూర్ :**



వెంకటాపూర్ మండలం లోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ గోనీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్ మండలం లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి.**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్ టి యు భవన్ లో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు. ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలను ఉదృతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని విద్యారంగానికి 15% నిధులు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కామన్ విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా మహాసభలు డిసెంబర్ 22 23న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా మహాసభలో విద్యారంగ సమస్యల పరిష్కార ధ్యేయంగా భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా మహాసభలను విద్యార్థులు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, పగిడి అన్వేష్, కొండగొర్ల సాయికుమార్, రణదీప్, చెన్నూరు రామ్ చరణ్, దుర్గం శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ హాస్టల్ పిల్లల శ్రేయస్సుకే మొదటి ప్రాధాన్యత

- **ములుగు డీఈవో సిద్ధార్థ రెడ్డి**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

చల్వాయి మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు హాస్టల్ వర్కర్లు ఆస్తులు ఇన్చార్జ్ స్పెషల్ ఆఫీసర్ జిసిడిఓ లతో సౌకర్యాల గురించి విద్యార్థులు ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి గురించి డీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో పిల్లలతో వాళ్ల సమస్యల గురించి కావలసిన సౌకర్యాల గురించి ప్రస్తుతం వాళ్లు తింటున్నటువంటి హాస్టల్ ఫుడ్డు నాణ్యత గురించి తెలుసుకొని. హాస్టల్ నిర్వాణకు కావలసిన ప్రాధమిక అవసరాలన్నీ సమకూరుస్తామని కానీ గుడ్డు తయారు చేసే ఇంటి వర్కర్లు మరియు స్కావెంజర్లు వాచ్మెన్ అందరు కూడా ప్రతి విషయం పట్ల చాలా జాగ్రత్తగా విపత్తుతో ఉద్యోగం చేయాలని పిల్లలకి ఎప్పుడు అందుబాటులో ఉండాలని లేదంటే చర్యలు తీసుకోబడతాయని వారికి మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ బుర్ర రజిత గౌడ్ మాట్లాడుతూ పిల్లలు హాస్టల్లో ఫుడ్ లీడర్ గా ఉంటూ మంచిగా చదువుకోవాలని మరియు పరిశుభ్రతను మెయింటైన్ చేయాలని కిచెన్ గార్డెన్ లాంటి పనుల నిర్వహణలో పాల్గొనాలని ఎక్కువ హాజరు శాతంతో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సందర్భంగా మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గండు కుమార్ మాట్లాడుతూ హాస్టల్ వర్కర్స్ కు పిల్లలకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. గోవిందరావుపేట మండల విద్యాధికారి గొండి దివాకర్ గారు హాస్టల్ వర్కర్లు పిల్లలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఎలాంటి సౌకర్యం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చల్వాయి హాస్టల్ ఇన్చార్జ్ స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి. కేర్ టేకర్ స్వాతి మరియు ఇతర వర్కర్స్ పాల్గొన్నారు.

## మాదిగల హక్కుల ఉద్యమ యోధుడు

- **ఎస్సీ వర్గీకరణ ఉద్యమిస్తున్న దళిత నాయకుడు**
- **సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి**
- **మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న భద్రయ్య**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మలిదశ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు ఎన్నో అవకతవకలు తట్టుకొని ఉద్యమానికి పునాదులు మాదిగలే అనే సంకల్పములో జాతిని ముందుకు నడిపిన మలిదశ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ టీఎస్ గడ్డం భద్రయ్య మాదిగ మాటల్లో విందాం ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులదే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై 30 సంవత్సరాలుగా జరుగుతున్న సుదీర్ఘ ప్రయాణంలో 18 మంది మాదిగ అమరవీరులు నేల కోరి పోరు బాటలో నడిచి జాతి కోసం ప్రాణాలర్పించిన వీరులందరికీ మాదిగ జాతి కన్నీళ్లతో ఉద్యమ జోహార్లు తెలుపుతున్నది. ఎంతోమంది అమరుల త్యాగాలే నేటి వర్గీకరణకు అనుకూల తీర్పు ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం ఈదుమూడి అనే గ్రామంలో 20 మంది దండోరా సభ్యులతో మొదలై వర్గీకరణ సాధించుకొని లక్షల మందితో ఉద్యమం మొదలైంది.

32 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎస్సీ రిజర్వేషన్ల చట్టాలు, ఆర్డినెన్స్ జీవోలు సాధించుకున్నాం,

జిల్లాల నుండి, నియోజకవర్గం, మండలాలు, గ్రామాలు, ప్రతి ఒక్కరూ గల్లి నుండి, ఢిల్లీ దాకా, జంతర్ మంతర్ వద్ద, ధర్నా, రాష్ట్ర రోకోలు, చేసి సాధించుకున్న" వర్గీకరణ మాదిగల విజయమే

అని అన్నారు.





## గోవిందరావుపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

- మహిళా సంఘాలకు భారీగా బ్యాంకు లింకేజి రుణాలు

**గోవిందరావుపేట, నవంబర్ 22 డిడి9 వార్త**

మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ః అనంతరం మండల పరిధిలోని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు రూ. 29 కోట్లు 86 లక్షలు 50 వేల రూపాయల రుణాల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

- నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులు దగ్ధం
- జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్.



**గోవిందరావు పేట, నవంబర్ 22 డిడి 9వార్త**

కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పసర లో నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ 2020 కరోనా టైంలో 29 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, అనే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడ్లను సిఐటియు సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నది అని అన్నారు. ఇప్పుడున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా లేబర్ కోడ్ లలో కార్మిక సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించేవిగా ఉన్నాయి. కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడానికి ఉపయోగపడతాయి అన్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయడం బిజెపి యొక్క ఫాసిస్ట్, నియంతృత్వ పోకడలకు తార్కాణం అన్నారు. ఈ లేబర్ కోడ్ లు 2020లోనే వచ్చినప్పటికీ కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు, ఆందోళన పోరాటాల ఫలితంగా ఇన్ని సంవత్సరాలు అమలు చేయడానికి వెనుకాడిన ప్రభుత్వం ఇప్పుడు బరితెగించి బీహార్ ఎన్నికల తర్వాత అమలుకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధులకు విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సమరశీల ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమ మల్లారెడ్డి, నాగరాజు, అంబాల మురళి, విజయ కుమారి, రాజు, సంపత్, బి రవి, అశోక్, భాగ్యమ్మ, నిర్మల, చేరాలు, సమ్మక్క, సారమ్మ ,శ్రీను, రామ్మూర్తి, టి రవి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది: ఎమ్మెల్యే విజయరమణరావు

- పోత్కపల్లి సాగునీటి కోసం కాలువ తీత పనులు ప్రారంభం

**పెద్దపల్లి, నవంబర్ 22 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలం మడక గ్రామంలో 42 ఆర్ కెనాల్ నుండి పోత్కపల్లి పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన కాలువ తీత పనులను గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు శుక్రవారం ప్రారంభించారు. పోత్కపల్లి ఊర చెరువులోకి నీరు సులువుగా చేరేందుకు, రైతుల సహకారంతో వారి పొలముల్లోంచి తీసే కాలువ పనులకు ఎమ్మెల్యే స్వయంగా రైతులతో కలిసి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ... రైతు బాగుంటేనే రాజ్యం బా గుం టుం ది . రైతన్నలకు సాగునీరందించడమే మా ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అని చెప్పారు.



మాజీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ఆయన, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట అనవసర కటింగ్ వేయడం ద్వారా నష్టపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం——కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వడ్ల కటింగ్ పూర్తిగా రద్దు చేసి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. రైతులకు నీరు అందే విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదని స్పష్టం చేస్తూ, కాలువ పనులకు సహకరిస్తున్న రైతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కును మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం ములుగు మండల పరిధిలోని 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కా



ర్యక్రమంలో పిఎస్ సి ఎస్ చైర్మన్లు, సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చెత్తను కాల్చితే చర్యలు తప్పవు: కమీషనర్ అరుణశ్రీ

- పర్యావరణ అవగాహన కోసం పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి,నవంబర్ 22(డీడీ9 వార్త):**

చెత్తను కాల్చడం పర్యావరణానికి హానికరం అని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ రూపొందించిన పోస్టర్‌ను రామగుండం మునిసిపల్ కమీషనర్ జె. అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చెత్తను తగలబెట్టడం నేరమని, దీనిపై రూ.5,000 జరిమానాతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: జడ్జి శ్రీనివాసరావు

- న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు జడ్జి సూచనలు

**పెద్దపల్లి,నవంబర్ 22(డీడీ9 వార్త):**

గోదావరిఖనిలో నర్సింగ్ కళాశాల నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న జిల్లా అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి టి. శ్రీనివాసరావు విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. యువత చెడు ప్రభావాలకు లోనవకుండా, లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించిన ఆయన, మొబైల్ ఫోన్ దుర్వినియోగం, మోసపూరిత ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరకట్నం వంటి సమస్యలు ఎదురైతే న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికారి ప్యానెల్ లాయర్లు భూమయ్య, అమరేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

- **టిఎస్ యూ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య**



**భూపాలపల్లి నవంబర్ 22 ( డిడి 9 వార్త )**

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు.భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ పాత లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి నేడు అమలులోకి వచ్చిన సందర్భంగ కార్మిక వ్యతిరేక బ్రిటిష్కాలం నాటి నల్ల చట్టాలను కార్మిక వర్గంపై ప్రయోగించేందుకు కుట్ర చేస్తున్న బిజెపి పార్టీ నాలు కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని భారత రాజ్యాంగం లో పొందుపరిచిన 29 చట్టాలను,హక్కులను యధావిధిగా కొనసాగించాలని ఈ నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కుల కాలరాసే విధంగా ఉన్నాయని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి పాత లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కేంద్ర ప్రభుత్వం దేశం లో ఉన్న పరిశ్రమంలో అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత స్థాయిలో అన్ని కార్మిక సంఘాలు ఫెడరేషన్లు కార్మిక ఉద్యోగ సంఘాలు అనేక నిరసనలు, భారత్ బందులు, టోకెన్ సమ్మెలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ కార్మికుల అభిష్టానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలను సంప్రదించకుండా ఈ ఐదు సంవత్సరాల్లో ఎన్ని ఉద్యమాలు చేసినా మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. కార్పొరేట్ సంస్థలు బహూలజాతి కంపెనీల కు అనుకూలంగా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను నిన్నటి నుండి అమలులోకి తెచ్చిందని, మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు గా మార్చడానికి ఈ కోడ్స్ అమలులోకి తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా ప్రతిఘటించాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపు నిచ్చారు .ఈ విలేకరుల సమావేశం లో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్ నామాల శ్రీనివాస్ కాసర్ల ప్రసాద రెడ్డి రాళ్ల బండి బాపు జయశంకర్ సాజిత్ నరసింహ రెడ్డి సలీం మనోజ్ పాల్గొన్నారు.




## కార్మికులపై పనిభారం తగ్గించాలి

**డి డి 9వార్త , మణుగూరు. నవంబర్22 _**

టి జి ఎస్ ఆర్ టి సి.మణుగూరు డిపోలో కార్మికులపై పెంచిన పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జె ఎ సి ఆధ్వర్యంలో శనివారం నాడు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నేడు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పవన్ కుమార్, సి ఐ టి యు నుండి లింగయ్య, శేఖర్ ప్రసాద్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. పని భారాన్ని తగ్గించాలని ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జె ఎ సి నేతలు ప్రభుత్వాన్ని కోరారు.



## ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం..

- **భారీగా పాల్గొన్న మహిళలు..**
- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు/ నవంబర్ 22 డి డి 9 వార్త ..**

మణుగూరు కిన్నెర కళ్యాణ్ మండపంలో చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.వారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రతి కుటుంబం ప్రయోజనం పొందుతోందన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు ఉగాది, బతుకమ్మ వంటి పండుగల సందర్భాల్లో చీరల పంపిణీ చేయడం ద్వారా వారికి ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తమ ధర్మంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో మరింత సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మణుగూరు అభివృద్ధే తమ లక్ష్యం అని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు , తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత కంటి పరీక్ష శిబిరం ..

- **శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్ వారిచే..**
- **మున్నూరు కాపు సంక్షేమ సంఘం..**

**మణుగూరు/ నవంబర్ 22 డి డి 9 వార్త**

శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ లో ఈ హెచ్ ఎస్ సింగరేణి ఉద్యోగులకూ, మెడికల్ కార్డ్ ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకూ , పోలీస్ డిపార్ట్మెంట్ వారికి, హెల్త్ ఇన్సూరెన్స్ టి పి ఏ కార్డు , ఎన్ పి డి సి ఎల్ , & వారి కుటుంసభ్యులకు నగదు రహిత ఆపరేషన్లు కలవు.ఆరోగ్య శ్రీ సదుపాయం ఉపయోగపడుతుందని తెలిపారు.మున్నూరు కాపు సంఘ కార్యాలయం ,అంబేద్కర్ సెంటర్, డి.ఎస్.పి (DSP) ఆఫీస్ ఎదురుగా, మణుగూరులో ఆదివారం నాడు నిర్వహించబడును 9052562111 , 9133900054 , 9133900098. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా, వసతి & భోజన సౌకర్యం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘ కార్యదర్శి.. గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు...





## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **స్వయం సహాయక 120 మహిళా సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల చెక్కును , కళ్యాణ లక్ష్మీ , శాది ముభారక్ చెక్కులను , ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు....**

**తాడ్వాయి ( నవంబర్ 22 డిడి 9 వార్త ) :-**

మండలం లోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు.

అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి: ఐఎఫ్టీయూ

- **కార్మిక వ్యతిరేక కోడ్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్జీ-3 డివిజన్లో ఆర్డర్ కాపీల దహనం**

**పెద్దపల్లి, నవంబర్ 22 (డీడీ9 వార్త):**

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్లను రద్దు చేయాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న డిమాండ్ చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం ఈ కోడ్లను తక్షణమే అమలు చేస్తామని ప్రకటించడం కార్మికులకు ప్రతికూలమన్నారు. ఆర్జీ-3 డివిజన్ పరిధిలో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఆకుల వెంకన్న మాట్లాడుతూ... అసంఘటిత రంగంలో పనిచేసే శ్రామికులకు ఈ కోడ్లు తీవ్ర నష్టం చేసేవని, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ప్రయోజనాలకు కూడా భంగం కలుగుతుందని పేర్కొన్నారు. యూనియన్ హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటల పరిరక్షణ తగ్గించే విధంగానే ఈ కోడ్లు ఉన్నాయని విమర్శించారు. 4 లేబర్ కోడ్ల రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి. రమేష్, రాజనర్స్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 1న కలెక్టరేట్ వద్ద కాంట్రాక్టు కార్మికుల ధర్నా

- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపు**



**పెద్దపల్లి,నవంబర్ 22(డీడీ9 వార్త):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, ఎక్స్‌రే, డార్క్‌రూమ్, పేషెంట్‌కేర్ తదితర కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1న పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నాలో పాల్గొనాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 2 నుంచి 4 వరకు ఆసుపత్రుల వద్ద నిరసనలు, డిసెంబర్ 5న మెరుపు సమ్మె నిర్వహించనున్నామని అన్నారు. కనీస వేతనాల పెండింగ్ చెల్లింపులు, ఎక్స్టెన్షన్ టెండర్‌ల రద్దు, ప్రతి నెల 1వ తేదీన ట్రెజరీ ద్వారా 26,000 రూపాయల వేతనం చెల్లింపు, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత, వార్షిక 8.33% బోనస్ వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. యూనియన్ జండాలకు అతీతంగా అన్ని కాంట్రాక్టు కార్మికులు ఉద్యమంలో ఐక్యంగా పాల్గొనాలని సునీల్ పిలుపునిచ్చారు.

---

# అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

- **మంత్రి సీతక్క చొరవతో జేడి మల్లంపల్లి మండలం**
- **బీఆర్ఎస్ ఎందుకు మల్లంపల్లి మండలం ప్రకటించలేదు.**
- **ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి.....**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :** ఎన్నడూ లేని విధంగా ములుగు జిల్లా లో అభివృద్ధి చేస్తుంటే దానిని ఓర్చుకోలేక టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్నారనీ ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి విమర్శించారు.

కాకుల మర్రి లక్ష్మన్ బాబు నువ్వు ఏనాడైనా రైతులకు సమస్య వస్తె కనీసం కన్నెత్తి చూడలేని నాయకుడని,

అధికారం లేకపోయే సరికి మతి భ్రమించి మాట్లాడుతున్నావ్ ఖబడ్దార్ బిఆర్ ఎస్ పార్టీ నాయకుల్లారా అన్నారు.

అవినీతి , అక్రమాలకు , భూకబ్జాలకు , లిక్కర్ దందాలకు , కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అని మర్చిపోవద్దు.

ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఎండ్లలోనే ములుగు జిల్లాకు అభివృద్ధి పనులకు కొన్ని వందల కోట్ల రూపాయలు మంజూరు చేయడం తో తట్టుకోలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.

మీరు ఎన్నీ అసత్యపు ఆరోపణలు చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరని అన్నారు. నాడు జూబ్లీహిల్స్ లో మీ డ్రామరావు కు తగిన బుద్ధి చెప్పిన ప్రజలు

బీసీ రిజర్వేషన్లను 42% త్వరలోనే పార్టీ పరంగా ఆమోదించనుంది.

స్థానిక ఎన్నికలలో ఓట్ల స్వలాభం కోసం నీచ రాజకీయాలు చేయడం సరైంది కాదని హెచ్చరించారు .

మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం వెళితే త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్తారనీ రవీందర్ రెడ్డి తెలిపారు.







# రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు: సీపీ అంబర్ కిషోర్ ఝా

- **అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్‌స్పాట్ల పరిశీలన – సురక్షిత ప్రయాణం మా లక్ష్యం**

**పెద్దపల్లి,నవంబర్ 22(డీడీ9 వార్త):** రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా రామగుండంను అభివృద్ధి చేయాలని పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంచిర్యాల జోన్‌లో వేంపల్లి-ముల్కల బ్రిడ్జ్, గుడిపేట బ్రిడ్జ్‌తో సహా గతంలో ప్రమాదాలు జరిగిన 'బ్లాక్ స్పాట్స్' ను స్వయంగా పరిశీలించారు. ఆర్ అండ్ బీ, ఆర్టీవో, ఎక్సైజ్, హైవే ఇంజనీరింగ్, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతో కలిసి జరిగిన ఈ పర్యటనలో ప్రమాదాలకు గల సాంకేతిక లోపాలను గుర్తించి వెంటనే పరిష్కారాలు చేపట్టాలని సూచించారు. స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, రాంగ్ రూట్ ప్రయాణాలను అరికట్టాలని ఆదేశించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చలికాలంలో మంచు కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నందున జాగ్రత్తగా, నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. ప్రధాన రహదారులపై నిరంతర పెట్రోలింగ్ కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం అద్భుతం

- **ఇండియా హౌస్ బృందం ప్రశంస**
- **గిరిజన సంస్కృతి పరిరక్షణకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ కృషి అభినందనీయం**

**భద్రాచలం, నవంబర్ 22 (డిడి9 వార్త)** గిరిజన తెగల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను సేకరించి,వాటిని మ్యూజియం రూపంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్‌ను ఇండియా హౌస్ బృందం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌పై పనిచేస్తున్న ఇండియా హౌస్ బృందం సభ్యులు శ్లాహ్నవి, డిప్యూటీ కలెక్టర్ మురళి, మరియు సోనాలి గాడ్గే శనివారం భద్రాచలం పర్యటనలో భాగంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియంలో ప్రదర్శించిన గిరిజనుల కళాఖండాలను, పాతకాలపు పనిముట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని నేటితరం యువతకు, పిల్లలకు తెలిసేలా కళాఖండాలను ఏర్పాటు చేయడంతో పాటు, వాటి చరిత్రను తెలుగు మరియు ఇంగ్లీషులలో ముద్రించి ప్రదర్శించడం పర్యాటకులకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తుందని కొనియాడారు. ఇక్కడి ప్రదర్శనలు చూసినప్పుడే తమకు పూర్తిస్థాయిలో అవగతమైందని తెలిపారు. అలాగే, మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేయడం బాగుందని ప్రశంసించారు. పాతతరం గిరిజనులు ఆస్వాదించిన ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్లు వంటి సాంప్రదాయ వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని పేర్కొంటూ, గిరిజనులు తమ సంస్కృతిని కాపాడుకోవాలని సందేశం ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల జీవన విధానాలపై రీసెర్చ్ చేయడానికి తాము వచ్చినట్లు ఈ సందర్భంగా ఇండియా బృందం సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





---

# అభయాంజనేయ స్వామి గుడికి ధూప దీప నైవేద్యాలు..

- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు..**

**నవంబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సహకారంతో నూగూరు వెంకటాపురం మండలంలోని మంగపేట రోడ్డులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్య ఖర్చులు, నెలవారిగా గుడి మెయింటినెన్స్ కొరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం అందించడం జరిగింది. ఎన్నో ఏళ్ళ తరబడి మారుమూల ప్రాంతమైన వెంకటాపురానికి ఇలాంటి ధూప, దీప నైవేద్యం కింద ప్రభుత్వం నిధులు అమలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సహాయ సహకారానికి కృషి చేసిన భద్రాచలం ఎమ్మెల్యే గారికి వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయంలో పూజలు నిర్వహించే పూజారికి నెలకు రూ. 10,000లతో పాటు గుడి నిర్వహణకు అవసరమయ్యే ధూప దీప నైవేద్యాలకు మరికొంత మొత్తాన్ని దేవాదాయ శాఖ నుంచి ప్రతినెల అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



# అక్రమ గ్రా(ట్రా)వెల్

- గుట్టలను కొల్లగొట్టి కోట్లు దండుకుంటున్న వైనం
- బడా బాబుల ఆగడాలకు వత్తాసు పలుకుతున్న యంత్రాంగం
- అనుమతులకు మించి అక్రమ తవ్వకాల వ్యవహారం
- నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తోలకాలకు సహకారం
- ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయంటూ ఫీంకారం
- అనుమతి పత్రాలు ఉంటే చూపడానికి ఎందుకీ మౌనం
- రాత్రి అయితే మొదలవుతున్న చీకటి దందా వ్యవహారం



**చర్ల, నవంబర్ 22 (డిడి 9 వార్త)**

పచ్చదనంతో కళకళలాడే కొండలను సైతం పిండి చేస్తూ పర్యావరణాన్ని కాపాడవలసిన వారే స్వలాభం కోసం ప్రకృతి ని నాశనం చేయడం వలన అది మానవ వినాశనానికి దారితీస్తుంది. చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో గత కొద్ది రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నారు కొందరు బడాబాబులు. ఏజెన్సీలో జీవించే పేదవాడి ఇంటికో లేక పేదవాడికి రోడ్లు నిర్మించడానికో ప్రభుత్వ అనుమతులు ఇచ్చిందను కోవడం గ్రామాభివృద్ధిలో భాగంగా భావించవచ్చు. కాని గుట్టలను సైతం కొల్లగొట్టి బడాబాబుల జేబులు నింపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన స్థలంలో ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఎవరిచ్చారు, దీని వెనుక వున్న సూత్రధారులు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవేళ ప్రభుత్వ శాఖల నుండి గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు పొంది ఉంటే ఎన్ని హెక్టార్లకు అనుమతులు మంజూరు అయినవి, ఎన్ని క్యూబిక్ మీటర్ల వరకు తవ్వకాలు జరపడానికి అనుమతులు ఉన్నవో తెలియజేయాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ సంస్థల అభివృద్ధికి కాకుండా ప్రైవేట్ వ్యక్తుల లబ్ధి కై మొగ్గుచూపటం, రెవెన్యూ శాఖ, మైనింగ్ శాఖ అధికారులు మౌనం వహించడం వెనుక ఏదో మతలబు ఉండొచ్చని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూమిని, భూమిపై ఉన్న కొండలు, అడవులు, నదులు, సహజ వనరులు వీటన్నింటిని కాపాడుకోవాలి తప్ప నాశనం చేయకూడదు ఇది ఇలాగే కొనసాగితే మానవజాతి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని కొందరు పర్యావరణవేత్తలు విశ్లేషిస్తున్నారు

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

**మహాదేవపురం నవంబర్ 22 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి హెచ్ ఎస్ ) బాలికల లో చదువుతున్న పేదింటి బిడ్డ పెద్ది స్నేహ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక అయినట్టు పాఠశాల క్రీడా ఉపాధ్యాయిని పూర్ణిమ తెలిపారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న స్నేహ హనుమకొండ లో 18 న జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో అండర్ 17 విభాగంలో భూపాలపల్లి జిల్లా తరపున ఆడి అత్యంత ప్రతిభ కనపరచడంతో ఈనెల 23 నుండి 25 వరకు భువనగిరిలో జరగబోయే రాష్ట్రస్థాయి హెచ్.జి.ఎఫ్ పోటీలకు ఎంపిక అయినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్నేహ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.



రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన స్నేహను ఉపాధ్యాయులు సరిత, మధు, సుధారాణి, సరితా దేవి, హోలీ పాషా, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, సాహెదా బేగం, ప్రసూన, దీపిక, ఆంజనేయులు, అంజద్ పాషా లు అభినందించారు.

# భట్టి గారు నా భూమిని కాపాడండి

- పట్టా ఉన్న నా భూమిని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారు
- డిప్యూటీ సీఎం కు మొరపెట్టుకున్న జానకిపురం గ్రామానికి చెందిన మహిళా రైతు
- వెంటనే అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**బోనకల్,నవంబర్ 22,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన బోల్లెపోగు నరసమ్మ భర్త నాగేశ్వరరావుకి చెందిన పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 382, 383, 384 లో ఎకరం 20 కుంటల భూమి ఉందని దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్స్ తెలంగాణ పాస్ బుక్ ఉన్నాయని.అయితే జానకిపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందుతూ శుక్రవారం బోనకల్లు మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసి బట్టి గారు నా భూమిని కాపాడండి అంటూ వేడుకొంది. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి స్పందించి అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నరసమ్మకు న్యాయం చేయాలని అక్కడున్న రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతీ.
- ఇంటింటికి ఇందిరమ్మ చీర.
- ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి.
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.
- ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.....

**తాడ్వాయి ( నవంబర్ 22 డిడి 9 వార్త ) :-**

ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతీఅని, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు.

శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.

అనంతరం ములుగు మండలం లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లిం



# అదెర్య పడొద్దు అండగా ఉంటాం

- దిశ దిన కర్మకు సహాయం.

**నవంబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.**

నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి 3000 వేల రూపాయలు 25 కేజీల రైస్ అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్.

వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా లోని గత పది సంవత్సరముల నుండికిడ్నీవ్యాధితో బాధపడుతు మూడు రోజుల క్రితం చనిపోయిన ఈర్ప హరీష్* నిరుపేద ST కుటుంబనికి.దిశ దిన కర్మలకు



కుటుంబానికి సహాయం చేయటము జరిగింది. గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 3000 వేల రూపాయలు. 25 కేజీ ల రైస్ బ్యాగ్ అందజేయటము జరిగింది. నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, సొలం ఓంపతి .పోడెం సురేష్. మాటూరి వెంకటేష్. సొలం సతీష్. మాటూరి వెంకటేష్. బంద రాము. గగ్గురి రమేష్. బట్ట నారాయణ. దర్రాజు దామోదర్. బట్ట శేఖర్. సొలం చంటి. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు. బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.దర్రాజు గురుమూర్తి. చిదేం ఋుషుశ్వర్రావు. మడకం నాని. మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద రవి.ఎక్కిబోయిన సాయి కిరణ్. చారి. కొప్పుల ప్రసాద్.మంచర్ల అబ్బరాజు. కుంట సందీప్. బంధ సాంబం. కుంట సంపత్. కొంగురి శాసంత్. కంటం ప్రణయ్. లంజపల్లి చంటిబాబు. మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి నిత్యాన్నదాన పథకానికి రూ.1,49,000/ విరాళం

- **ఉదారత చాటుకున్న దంపతులు.**

**భద్రాచలం, నవంబర్ 22 (డీడీ9 వార్త)**
భద్రాచల పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లాకు చెందిన దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు వాస్తవ్యులు అయిన శ్సూరిబాబు, నాగలక్ష్మి దంపతులు శనివారం నాడు స్వామివారి అన్నదాన నిమిత్తం ఒక లక్ష నలభై తొమ్మిది వేల రూపాయలు 1,49,000/ విరాళంగా అందించారు. దాతలు సూరిబాబు, నాగలక్ష్మి దంపతులు ఈ మొత్తాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, భద్రాద్రి రామయ్య సేవలో భాగస్వామ్యం కావడం తమ పూర్వ జన్మ సుకృతమని, అన్నదానం చేయగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దాతల విశాల హృదయాన్ని దేవస్థానం అధికారులు, అర్చకులు అభినందించారు.

# డ్వాక్రా రుణ వేధింపులకు వెల్లువ

- **భట్టి కాన్వాయ్‌ను ఆపి ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు**
- **10 లక్షల రుణానికి 15 లక్షలు వసూలా?**
- **అధికారుల బెదిరింపులతో తీవ్ర ఆగ్రహం**
- **చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్కకు మహిళల వినతి**

**బోనకల్,నవంబరు,(డీడీ9 వార్త):**
మండలం ఆళ్లపాడు,గోవిందపురం(ఏ) గ్రామాల్లో డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న రుణ వేధింపులు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాన్వాయ్ శనివారం రాయన్నపేట గ్రామ సమీపానికి చేరుకోగానే డ్వాక్రా మహిళలు గుంపులుగా కలుసుకున్నారు. భాగం నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో మహిళలు తమపై జరుగుతున్న అన్యాయాన్ని భట్టి విక్రమార్కకు వివరించి వినతిపత్రం అందజేశారు. 10 లక్షల డ్వాక్రా రుణాన్ని 15 లక్షలు కట్టాలని అధికారులు వేధిస్తున్నారని, వసూలు పేరుతో బెదిరింపులు, ఒత్తిళ్లు పెంచుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ రుణం కంటే అధికంగా వసూలు చేయడం చట్టపరంగా సరైంది కాదని ,తక్షణం విచారణ జరిపి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## గిరిజనుల విద్య, సంక్షేమంలో భద్రాచలం

# ఐటీడీఏ నూతన ఒరవడి ఐటీడీఏ పీఓ రాహుల్

- **మారుమూల గ్రామాలకూ సంక్షేమ ఫలాలు**
- **గిరిజన మహిళా ఉత్పత్తులకు లండన్ దాకా గుర్తింపు**



**భద్రాచలం, నవంబర్ 22 (డిడి9 వార్త)**
మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన స్పష్టం చేశారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో భద్రాచలం పర్యటనకు వచ్చిన ఇండియా బృందం సభ్యులతో ఐటీడీఏ పీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ... ప్రైమరీ స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ అభినందించి, రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏలలో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లే కాక, 750 పీఎం శ్రీ పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జీపీఎస్ పాఠశాలల్లోని గిరిజన చిన్నారుల కోసం ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టి, విద్యపై వారికి ఆసక్తి కలిగేలా ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా ఈ సంవత్సరం 98 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రకటించారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు అందించి, ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న 45 వేల మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు అందించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు సమకూరుస్తున్నామని వెల్లడించారు. అలాగే మారుమూల గ్రామాలలో అంగన్వాడి సెంటర్ల నిర్వహణ, రోడ్ల సౌకర్యం కల్పిస్తున్నామని, అలాగే గిరిజన రైతులకు ట్రై కార్ ద్వారా కరెంటు బోరు మోటార్లు అందిస్తున్నామని తెలిపారు. కొండరెడ్ల గ్రామాలలో నివసిస్తున్న కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పొందుతున్న గిరిజన మహిళలకు 90% సబ్సిడీతో రుణాలు అందించామని పీఓ రాహుల్ తెలిపారు. ప్రస్తుతం 20 యూనిట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని, సోప్ యూనిట్, న్యూట్రిమిక్స్, మిల్లెట్ బిస్కెట్, ఇప్పపువ్వు లడ్లు, చిక్కి యూనిట్లు మంచి లాభాలతో నడుస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు లండన్ వరకు సేల్ అవుతున్నాయని, ఈ ఘనతను ప్రధానమంత్రి సైతం ప్రస్తావించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీడీఏ పీఓ బి రాహుల్ కృషిని ప్రశంసించిన ఇండియా బృందం. అనంతరం బృందం సభ్యులు మాట్లాడుతూ, రెండు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామాలలో పర్యటిస్తున్నామని, ఐటీడీఏ ద్వారా గిరిజనులకు సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్న తీరు చాలా బాగుందని ప్రశంసించారు. గిరిజన మహిళలు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకుని పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో చక్కటి మెను, కాస్మోటిక్, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బృందం సభ్యులు పదో తరగతి విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ కల్పించి, జీసీసీ ప్రాంగణంలోని సోప్ యూనిట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు శ్రీమతి జాహ్నవి, శ్రీమతి సోనాలి గాడ్గే, డిప్యూటీ కలెక్టర్ మురళి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం సుభద్ర పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- **టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**
- **ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని కోరిన జర్నలిస్టులు**

**పెద్దపల్లి, నవంబర్ 22(డిడి9 వార్త):**
దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని శనివారం టీయూడబ్లుజేఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదొడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ఇండ్ల స్థలాలు కేటాయించాలి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టులకు అనుకూలంగా కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి..**

కొత్త అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులివ్వాలివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పలు సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు.




**మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించాలి..**

జర్నలిజంలో మహిళలది ప్రత్యేక స్థానమని ఆ జర్నలిస్టులకు పని చేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం మీడియా సంస్థలు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.

**ఎంపానల్‌లో చేర్చాలి...**

అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలన్నింటికి అవకాశం కల్పించి వాటిని ఎంపానెల్మెంట్లో చేర్చి వారికి కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలు కల్పించాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీ, కలెక్టరేట్ ఏవో దురుశెట్టి శ్రీనివాసకు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట జర్నలిస్టులు, కమిటీ సభ్యులు రమేష్, రాజు, శివ, లింగన్న, పూసల రవి, కోటేష్, క్రాంతికిరణ్, రాజ్ కుమార్, సంపత్ కుమార్ ఉన్నారు.

# ఈ సారి రైతులందరికీ బోనస్ వచ్చేనా..

- **రైతులకు కష్టాలు తీరేది ఎన్నడో**
- **ప్రభుత్వం స్పందించాలంటున్నా రైతన్నలు..**
- **విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీటి ఖర్చులు, కార్మిక వ్యయం— అన్నీ పెరిగిపోతున్నాయి... రైతు ఆవేదన.**



**పినపాక/ నవంబర్ 22 డి డి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, ఖరీఫ్ పంట అయిపోయి రబి వచ్చాయి. అయ్యా మండలలో పినపాక, కరకగూడెం, ఆలపల్లి, గుండాల, బూర్గంపాడు మండలాల రైతులు ఈ సంవత్సరం ఎదుర్కొంటున్న పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. పంటలు బాగా పండినా, సరైన ధరలు రాకపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం నుండి బోనస్ ప్రకటించిన ప్పటికీ కొంతమంది రైతులకు బోనస్ వచ్చిందని మరి కొంతమంది రైతులకు ఖరీఫ్ సీజన్ బోనస్ రాకపోవడం వలన ఆశించిన రైతులు ఇప్పుడు నిరాశలో మునిగిపోయారు. ప్రధానంగా పత్తి, వరి, మొక్కజొన్న వంటి పంటలను పెద్ద ఎత్తున సాగు చేసిన రైతులు పెరుగుతున్న ఖర్చులతో ఇబ్బందులు పడుతుండగా, మార్కెట్లో ధరలు పడిపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారింది.

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీటి ఖర్చులు, కార్మిక వ్యయం—— అన్నీ పెరిగిపోతున్నాయి. రైతులు పెట్టిన పెట్టుబడి కనీసం తిరిగి వచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతో, కుటుంబాలు అప్పుల భారంతో తల్లడిల్లుతున్నారు. మార్కెట్లలో దళారుల ఆధిపత్యం పెరిగిపోవడం తో, రైతుల వద్ద దళారుల వస్థ పంటను తక్కువ ధరకే కొనుగోలు చేయడం వంటి సమస్యలు రైతాంగాన్ని మరింతగా కుదేలు చేస్తున్నాయని రైతుల ఆ వేదన. పంట నాణ్యత ఎలా ఉన్నా, రైతులు చెప్పే ధరను పట్టించుకునే వారు లేరని వారు వెల్లడిస్తున్నారు.

మా శ్రమను తగ్గ ఫలితం లేదని రైతుల యొక్క ఆవేదన... పంట చేతికొస్తే ఆనందంగా ఉండాలి కానీ ఇప్పుడు మారింది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న పెట్టుబడులకు సరిపడా లాభం రావాలంటే బోనస్ చాలా అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు రక్షణ కవచంలా నిలవాలని వారు కోరుతున్నారు. ఈ మండలాల్లో వేలాది మంది రైతుల ఆశలు ప్రభుత్వ నిర్ణయంపై నిలిచిపోయాయి. వారి శ్రమకు న్యాయం చేస్తూ బోనస్ ప్రకటించి, రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ సంఘాలు, రైతు నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
- **ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ**
- **బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

**బోనకల్,నవంబర్ 22,(డీడీ9 వార్త):**

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతర పనులను యజ్ఞంలా చేపట్టాలి

- **గిరిజన సంప్రదాయాలను ఉట్టి పడేలా ఏర్పాట్లు ఉండాలి.**
- **నాణ్యతా ప్రమా ణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.**
- **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**తాడ్వాయి ( నవంబర్ 22 డిడి 9 వార్త ) :-**

మేడారం జాతర పనులను యజ్ఞంలా చేపట్టాలని, గిరిజన సంప్రదాయాలను ఉట్టి పడేలా ఏర్పాట్లు ఉండాలని, నాణ్యతా ప్రమా ణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో మంత్రి సీతక్క, కలెక్టర్, పి.ఓ. తో కలిసి నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పి. ఆర్., ట్రైబల్ వెల్ఫేర్, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇర్రిగేషన్, విద్యుత్, టూరిజం, ఫారెస్ట్, వైద్య శాఖ అధికారులతో మేడారం జాతర పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

అంతకుముందు మేడారం లోని గిరిజన మ్యూజియం, మిషన్ భగీరథ ఓ హెచ్ ఆర్ ఎస్ వాటర్ ట్యాంకులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి, కటాక్షపూర్ జాతీయ



రహదారి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మంగపేట బస్టాండ్ నిర్మాణ పనులు డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని అన్నారు. మహాజాతరకు ముందు వన దేవతలను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్న క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని అన్నారు. మహా జాతరను విజవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మల కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తం గా తెలిసే విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు. అదనపు లేబర్, యంత్రాలు, నిపుణులను సమకూర్చుకొని నిర్ణీత సమయానికి పనులన్నీ పూర్తి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి , మాజీ ఎంపీటీసీ వత్తిని రాజు , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు రవీందర్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లు జంపన్న రాజశేఖర్ , ఏపిఓ వసంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ నియామకం

- **భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడికి కీలక పదవి**

**బోనకల్,నవంబర్ 22,(డిడి9 వార్త):**

ఎఐసీసీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త అధ్యక్షుడిని నియమించింది. వైరా కు చెందిన నూతి సత్యనారాయణను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంచుకుంటూ పార్టీ హైకమాండ్ ఆదేశాలు జారీ చేసింది.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అత్యంత సన్నిహితుడు, విశ్వసనీయ అనుచరుడిగా పేరుపొందిన సత్యనారాయణకు జిల్లా పగ్గాలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.రానున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్లో బలం పెంచే చర్యగా పార్టీ వర్గాలు చూస్తున్నాయి.







# రామరాజ్యం పేరుతో బిజేపి రాక్షస పాలన

- మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖ
- పోలవరంతో భద్రాద్రి ఉనికికే ప్రమాదం
- ఆ ఆదు వంచాయితీలను తెలంగాణలో కలపాలని
- ఆపరేషన్ కగార్ ఓ వచ్చి బూటకం
- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేయాలి
- శంతవనంత ముగింపు సభను జయప్రథం చేద్దాం
- చాడా, తక్కెళ్లపల్లి, బాలనర్సింహా, కలివేన, నెల్లికంటి, సాబీర్ పాషా
- భద్రాచలంలో ముగిసిన ప్రచారజాత

**భద్రాచలం నవంబర్ 22 ( డిడి9 వార్త )**

రామరాజ్యం పేరుతో బిజేపి దేశంలో రాక్షస పాలన సాగిస్తూ మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీసి కాశాయం పార్టీ పైచాచికి అనందాన్ని పొందుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎలి చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా జోడోఘాట్లో కోమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ప్రారంభమైన ప్రచార జాత 12 జిల్లాల మీదుగా 35 నియోజకవర్గాల పరిధిలో కొనసాగి శనివారం భద్రాచలంలో ముగిసింది. ప్రచారజాత బృంధం భద్రాచలం గోదావరి బ్రిడ్జీ సమీపానికి రాగానే సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూల మాలలు వేశారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. అంబేద్కర్ విగ్రహంతో పాటు విప్లవ వీరుల విగ్రహాలకు పూల మాలలు వేసిన నాయకులు జోహార్లు అర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లె నర్సింహా ఆటాపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జాతా ముగింపు సభలో చాడా. తక్కెళ్లపల్లి మాట్లాడారు. కేంద్రంలోని మోడి సర్కార్ కులాలు, మతాల పేరుతో దేశంలో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అమలు వర్చాల్సిన పాలకులు హిందుత్వ ఎజెండాను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో కోట్లాది రూపాయలు వెచ్చించి రామమందిరాన్ని నిర్మించిన నరేంద్రమోడి ప్రభుత్వం భద్రాచలం రామాలయాన్ని విస్మరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం రామాలయం నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారని, ఈ విషయంపై దృష్టి సారించకునండా చోద్యం చూడటం సరైంది కాదని హితవు పలికారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణలో విలీనం చేయాలని, గోదావరి కరకట్టలను పటిష్ట పరిచి వరదభారి నుండి ఈ ప్రాంత ప్రజలను రక్షించాలని అన్నారు. ప్రశ్నించే వారిని నిర్భందిస్తూ, వారి గొంతులను నొక్కే ప్రయత్నం పాలకులు పూనుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కలివేన శంకర్, ఎం బాలనర్సింహా మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఓ వచ్చి బూటకం అని, ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి హతమారుస్తున్నారన్నారు. ఈ ఎన్ కౌంటర్లపై సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిజాన్ని హత్యలు, నిర్బంధాలతో అడ్డుకోవడం ఎవరి తరం కాదని, అది అనునిత్యం ఉదయించే అరుణ వర్ణమన్నారు. మావోయిస్టులను చంపేందుకు డెడ్లైన్ పెట్టిన కేంద్రం వారితో శాంతి చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. అడవుల్లో దాగున్న ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు అంటగట్టేందుకు ఆపరేషన్ కగార్ను ఓ పావుగా వాడుకుని నరహత్యలు పూనుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి కమంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అంతరాలు లేని సమాజ స్థాపనే ధ్యేయంగా నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉందన్నారు. స్వదేశ కాంక్షను తొలూత ప్రజల్లో రగిలించింది సిపిఐ అని స్వతంత్ర సంగ్రామంలో ఎందరో యువకిపోరాలు ప్రాణతర్పణం చేశారని చెప్పారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకు లను ఎదుర్కొన్న సిపిఐ ప్రజాక్షేత్రంలో సబ్బండ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత ఎరుపెక్కిన పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, మరో వందేళ్లయినా ఇదే స్పూర్తి కొనసాగుతుందన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్

26న ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోందని, కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈసభకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశ విదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావి వర్గ ప్రతినిధులు హాజరువుతున్నారని చెప్పారు. ఈ శతవసంత ఉత్సవ ముగింపు సభ విజయవంతానికి భారీ ఎత్తున ప్రజలను తరలించాలని, ఇందు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాను భూతిపరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, ఎసి నలీం, కమటం వెంకటేశ్వర రావు, చంద్రగిరి శ్రీనివాస్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు వల్లె నర్సింహా, మారపాక అనీల్, కసిరెడ్డి మణికంఠా రెడ్డి, రెహమాన్, లక్ష్మీనారాయణ, జిల్లాలోని మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం.
- జాతీయ మాల మహానాడు ములుగు జిల్లా నాయకులు కాళ్ళ రామకృష్ణ



**ఏటూరు నాగారం నవంబర్ 22(డిడి9 వార్త)**

రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏటూరునాగారం మండలకేంద్రం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, రాష్ట్ర నాయకులు చిట్ట మల్ల సమ్మయ్య మాదరి రామయ్య మాదరి చంద్రమౌళి మాదరి రాంబాబు పెంచికల లక్ష్మీనారాయణ మాదరి రాజు గోస్కుల రాంబాబు ఎండి ఖజా పాషా శ్రీనివాసు రెడ్డి దేవేందర్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మధిర మండలం లో గంజాయి
# రవాణా భండారం బట్టబయలు

- ముగ్గురు యువకుల అరెస్ట్
- మల్లారం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు ఉంచిన తనిఖీలో పట్టుబడి నిందితులు
- పరారీలో మరో ముగ్గురు కేసు విచారణ వేగవంతం చేసిన అధికారులు




**మధిర,నవంబర్ 21,(డిడి9 వార్త):**

మధిర రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. శుక్రవారం తేదీ 21.11.2025 న సాయంత్రం మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి సిబ్బందితో కలిసి మల్లారం క్రాస్‌రోడ్డు, సిరిపురం గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన బయటపడింది. సుమారు సాయంత్రం 4.30 గంటల సమయంలో కలకోట గ్రామం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు యువకులను ఆపి తనిఖీ చేయగా, టీఎస్ 07 హెచ్ 0914 నెంబర్ గల ఆక్టివా స్కూటీ డిక్కీలో నిషేధిత డ్రగ్ అయిన ఎండు గంజాయి 1.085 కిలోలు దాచిపెట్టినట్లు గుర్తించారు.

**అరెస్టు చేసిన నిందితులు:**

యంగల కార్తీక్ (22), కూలీ, కలకోట, తోటపల్లి రాహుల్ (19), ప్రైవేట్ ఉద్యోగం, కలకోట, తోటపల్లి చరణ్ శేఖర్ @ ఠాగూర్ (24), కూలీ, కలకోట

అధికారుల సమక్షంలో విచారణ జరపగా,గత కొంతకాలంగా గంజాయి సేవించే అలవాటు ఉందని, ఒడిశాకు చెందిన వ్యక్తి వద్ద నుండి గంజాయ్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.